# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** **తేదీ.08.07.2025.**

## <u>పోలీసు కమిషనరేట్ పరిదిలోని వివిధ కళాశాలలు మరియు స్కూల్స్ పరిసరాలలో "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసులు.</u>

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ రకాల మత్తు పదర్ధాలకు బానిసలు అవుతున్న యువత మరియు ఇతరులను మార్చి సభ్య సమాజంలో వారికి మంచి భవిష్యత్తు ఇవ్వడమే కాకుండా సమాజ శ్రేయస్సుకు దోహద పడే మంచి వ్యక్తులు గా తీర్చి దిద్దాలనే సదుద్దేశంతో గంజాయి, పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఇతర మత్తుపధార్ధాల వినియోగాన్ని అరికట్టడం మరియు అందరికి అవగాహన కల్పించాడానికి రాష్ట వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపధ్యంలో రాష్ట్ర డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి సిబ్బందితో కలిసి వివిధ కళాశాలల పరిసర ప్రాంతాలలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి సూచనల మేరకు ఈ రోజు డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారు, శ్రీ కె.ఎం.మహేశ్వర రాజు ఐ.పి.ఎస్.గార్ల పర్యవేక్షణలో ఎ.సి.పి.గార్లు వారి వారి సబ్ డివిజన్ పరిదిలోని వివిధ కళాశాలలు, స్కూల్స్ ఉన్న పరిసర ప్రాంతాలలో ఉన్న అన్నీ పాన్ షాప్స్ లను, బడ్డీ కోట్లలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో ప్రజారోగ్యాన్ని పాడు చేసే పొగాకు ఉత్పత్తులపై అనుమతులు కు వ్యతిరేకంగా, గుట్కా నిల్వలను ఇతర మత్తు పధార్ధాలను కలిగి ఉంటూ, విక్రయాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. అక్రమంగా కలిగిఉన్న పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని ఆయా యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

మరియు వివిధ కళాశాలలో విధ్యార్థినీ విధ్యార్ధులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గంజాయి, పొగాకు ఉత్పత్తులు, గుట్కా, ఇతర మత్తుపధార్ధాలను సేవించడం వలన కలిగే అనార్ధాల గురించి ప్రత్యేక నిపుణులతో అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సోదాలు నిరంతరం కొనసాగుతాయని, యువతను పాడు చేసే మత్తు పదార్ధాలు, పొగాకు ఉత్పత్తుల నిల్వలు కలిగి ఉన్న, అక్రమంగా వాటిని విక్రయాలు జరిపిన ఏ మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించడం జరిగింది.

* * *